# ఎన్నికలకు సర్వం సిద్ధం

- ఉదయం 7 నుంచి 5 గంటల వరకు పోలింగ్
- మహబూబ్‌నగర్, దేవరకద్ర బూత్‌లకు చేరిన ఎన్నికల సిబ్బంది, సామగ్రి



బూత్‌లకు వేళ్లేందుకు సమయత్తమవుతున్న ఎన్నికల సిబ్బంది



సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్ రవి నాయక్



జిల్లా కేంద్రంలో ఎన్నికల సిబ్బంది




సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రవికుమార్

మహబూబ్‌నగర్, నవంబర్ 29 : ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అధికారులు అసవరమైన అన్ని చర్యలు తీసుకున్నారు. గురువారం ఉదయం 7 గంటలకు పోలింగ్‌ను ప్రారంభించేందుకు అధికారులు సమాయత్తం అయింద్రు. మహబూబ్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని 275 బూత్‌లకు, దేవరకద్రలో 229 బూత్‌లకు ఎన్నికల సిబ్బంది ఈవీఎంల తోపాటు అవసరమైన ఎన్నికల సామగ్రితో చేరుకున్నారు. దీంతోపాటు మోడల్ పోలింగ్ బూత్‌లను కూడా అధికారులు సమర్థవంతంగా రూపొందించిన విషయం విధితమే. ఎన్నికలకు పక్కాగా అవసరమైన చర్యలు తీసుకున్నారు. పోలింగ్ సిబ్బందితో ఆయా రూట్లల్లో ప్రత్యేక వాహనాలను అధికారులు అందుబాటులో ఉంచారు. ఎన్నికల సామగ్రిని బుధవారం వరకు అన్ని పోలింగ్ కేంద్రాలకు చేరుకొన్నాయి. గురువారం ఉదయం 7 గంటలకు ఆరంభించిన పోలింగ్ సాయంత్రం 5 గంటలలోపు పోలింగ్ పరిధిలో ఉన్న వారందరితో ఓటింగ్ వేయించనున్నారు. మహబూబ్‌నగర్‌కు సంబంధించి బాలుర కళాశాలలో, దేవరకద్ర నియోజకవర్గానికి సంబంధించి బాలికల కళాశాలలో పోలింగ్ బూత్‌లకు ఎన్నికల సిబ్బందితోపాటు సామగ్రి పంపిణీ ప్రక్రియను ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రవి నాయక్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియను సమర్థవంతంగా ముందుకు తీసుకుపోవాలని, ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి ఇబ్బంది లేకుండా ముగించేందుకు పక్కాగా ఉండాలని సూచించారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్న తక్షణమే సమాచారం అందించి ఆ సమస్యను సమసిపోయేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ ప్రక్రియను ఎన్నికల సాధారణ పరిశీలకులు సంజయ్‌కుమార్ మిశ్ర, పోలీస్ ఎన్నికల పరిశీలకులు, ప్రత్యేక అధికారులు, ఎన్నికల అధికారులు పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఎన్నికల అధికారులు, సిబ్బంది ఉన్నారు.

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Badepally కి చెందిన G. Mahesh Kumar S/o G. Laxmanna, aged 39 years, Occ: Business R/o H.No.31-218, Gouri Shankar Colony, Badepally, Jadcherla Mandal, Mahabubnagar Dist., **Applicant / Borrower** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల బ్రాంచ్ గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్థి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కు గాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంత రములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల బ్రాంచ్ వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

**SCHEDULE OF THE PROPERTY:**
Residential house open plot No.239, total extent 150 Sq. yards, in Sy.No.232/Vu, situated within the limits of Yedira Village, Mahabubnagar Mandal & Dist. **Bounded by: East:** 25 ft. Road, **West:** Plot No.233, **North:** Plot No.238, **South:** Plot No.240.

**K. CHANDRA MOULI,** B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

## ఉమ్మడి మండలంలో 69 పోలింగ్ కేంద్రాలు

- సర్వం సిద్ధం చేసుకున్న అధికారులు

మహ్మదాబాద్, నవంబర్ 29 : ఉమ్మడి గండీడ్, మహ్మదాబాద్ మండలాల్లో 69 పోలింగ్ కేంద్రాల్లో గురువారం పోలింగ్ నిర్వహిస్తున్న అధికారులు తెలిపారు. మహ్మదాబాద్ మండలంలో 37 కేంద్రాలు ఉండగా గండీడ్‌లో 32 కేంద్రాలు ఉన్నాయి. గండీడ్ మండలంలో మొత్తం ఓటర్లు 28,178 మంది ఉండగా అందులో స్త్రీలు 16,632, పురుషులు 13,849 మంది ఉన్నారు. గండీడ్ మండలంలో 14,422 మంది స్త్రీలు ఉండగా 14,661 మంది పురుషులు ఉన్నారు. నేడు జరిగే అసెంబ్లీ ఎన్నికలకు అన్ని గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేసుకున్నారు. ఒక్కో కేంద్రానికి ఐదు మంది ఎన్నికల సిబ్బంది, ఒక మైక్రో అబ్జర్వర్ చొప్పున నియమించినట్లు అధికారులు తెలిపారు. మొత్తం ఉమ్మడి మండలానికి 414 మంది సిబ్బందిని ఎన్నికల అధికారులు నియమించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా 130 మంది పోలీ సు బలగాలతో బందోబస్తు ఏర్పాట్లను చేసినట్లు ఎస్సై సురేశ్ తెలిపారు. డీటీసీ ఎన్.అశోక్ గౌడ్, సీఐ ఆధ్వర్యంలో కేంద్ర బలగా లు 40, కర్ణాటక బలగాలు 59, పాలమూరు పోలీసు బలగాలు 31 మంది ఎన్నికల నిర్వహణలో పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు. నే డు జరిగే పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకున్నట్లు ఉమ్మడి మండలాల అధికారులు తెలిపారు.

## పోలింగ్ కేంద్రాల్లో పారిశుధ్య పనులు



పోలింగ్ కేంద్రాంలో పారిశుధ్య పనులు చేపడుతున్న సిబ్బంది

మహబూబ్‌నగర్‌టౌన్, నవంబర్ 29 : అసెంబ్లీ ఎన్నికలకు ఉన్నత అధికారుల ముమ్మర ఏర్పాట్లు చేశారు. మున్సిపాలిటీలో ఆయా పోలింగ్ కేంద్రాల్లో పురపాలిక ఆధ్వర్యంలో పారిశుధ్య పనులు చేట్టారు. కేంద్రాల్లో పారిశుధ్య విభాగ అధికారులు పనులు చేట్టారు. దాదాపు 300లకుపైగా పారిశుధ్య సిబ్బంది విధులు నిర్వహించారు.

## అయ్యప్ప స్వాములకు అన్నదానం



అన్నదాన దాతలను సన్మానిస్తున్న స్వాములు

బాలానగర్, నవంబర్ 29 : మండలంలోని పెద్దాయపల్లి గ్రామ శివారులోని అయ్యప్పస్వామి ఆలయంలో మంగళవారం రాయపల్లి గ్రామానికి చెందిన రమేశ్‌జీ దంపతులు స్వాములకు భిక్ష (అన్నదానం) ఏర్పాటు చేశారు. అంతకుముందు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి హారతి ఇచ్చారు. అలాగే అన్నదాన ప్రభును ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో గురుస్వాములు శ్రీనివాసులు, స్వాములు పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్ అభ్యర్థి గెలుపునకు పూజలు

మిడ్జిల్, నవంబర్ 29 : బీఆర్‌ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి భారీ మెజార్టీతో గెలువాలని మండల ప్రజాప్రతినిధులు, నాయకులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం మండల కేంద్రంతోపాటు వాడ్యాల్, బోయిన్‌పల్లి, వేముల, కొత్తపల్లి, చిల్వేర్, రాణిపేట తదితర గ్రామాల్లో ఆలయాలు, చర్చి, మజీద్‌ల్లో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, సీఎం కేసీఆర్ సార్ గెలువాలని ప్రత్యేక ప్రార్థనలు, పూజలు చేశారు. తెలంగాణలో మరింత అభివృద్ధి చెందాలంటే కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పాండు, జెడ్పీటీసీ శశిరేఖ, ఎంపీపీ సుదర్శన్, సర్పంచుల సంఘం మండలాధ్యక్షుడు జంగిరెడ్డి, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, పీఏసీసీఎస్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు సుధాబాల్‌రెడ్డి, శ్రీనివాసులుగుప్తా, సత్యంగుప్తా, జైపాల్‌రెడ్డి, అమర్నాథ్‌రెడ్డి, నారాయణరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, కృష్ణయ్య, శ్రీనివాసులు, నిరంజన్, వెంకట్ సాగర్, భాస్కర్, మల్లేశ్, వరుణ్‌రాజు, చంద్రశేఖర్, సుకుమార్, వెంకటయ్య ఉన్నారు.

## ఏర్పాట్లు పూర్తి

నవాబ్‌పేట, నవంబర్ 29 : మండలంలోని గ్రామాల్లో అసెంబ్లీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అసిస్టెంట్ రిటర్నింగ్ ఎన్నికల అధికారి మల్లికార్జునరావు తెలిపారు. మొత్తం 42 గ్రామ పంచాయతీల్లో 39,953 ఓటర్లకు గానూ 53 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. పోలింగ్ కేంద్రాల్లో కరెంటు, మంచి నీటివసతి, కల్పించినట్లు తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల అధికారులు, సిబ్బంది ఈవీఎంలతో చేరుకున్నట్లు వివరించారు.



నవాబ్ పేట పోలింగ్ కేంద్రానికి చేరుకున్న ఎన్నికల సిబ్బంది

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**
★ రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

**PLOT FOR SALE**
★ EMI Plots in Jadcherla, MUDA Approved Layout గజం: రూ. 8,000/-లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో, రూ. 10,000/-కే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి॥. 7780483434.
NT-314453

**ప్రకటన**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794